జూన్ 14, 2012

**భారత పార్లమెంటు షష్టిపూర్తి (60 సంవత్సరాలైన) స్మారక సందర్భంగా నాణేల జారీ**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ త్వరలో ఈ క్రింద పేర్కొన్న ₹ 5 మరియు ₹ 10 నాణేలను చెలామణిలోకి తీసుకురానున్నది. వీటి పరిమాణం, డిజైన్ మరియు మిశ్రమాల వివరాలు ఈ క్రింద ఇవ్వబడిన వివరాలతో సరిపోలునట్లు ఉంటాయి:

| **నాణెంవిలువ (డినామినేషన్)** | **ఆకృతి మరియు బాహ్యపు నడిమికొలత** | **అంచుల (రంపపుపళ్ళలాంటి) సంఖ్య** | **లోహపు మిశ్రమం వివరాలు** |
|---|---|---|---|
| అయిదు రూపాయల నాణెం | వర్తులాకారము<br>23 మిల్లీమీటర్లు | 100 | <u>నికెల్ ఇత్తడి</u><br>రాగి – 75%<br>జింకు – 20%<br>నికెల్ – 5% |
| పది రూపాయల నాణెం | వర్తులాకారము<br>27 మిల్లీమీటర్లు<br>(ద్వి లోహము) | ----- | **<u>బాహ్యపు రింగ్</u>**<br>(అల్యూమినియం కాంస్యం)<br>రాగి – 92%<br>అల్యూమినియం-6%<br>నికెల్ – 2%<br><u>మధ్యభాగం నాణెం</u> (కుప్రో నికెల్)<br>రాగి – 75%<br>నికెల్ – 25% |

| డిజైన్ | | |
|---|---|---|
| డినామినేషన్ | ముందువైపు | వెనుకవైపు |
| ఐదు రూపాయల నాణెం | నాణెం ఈ వైపున అశోక స్తంభం లోని సింహ బురుజు (capitol) మధ్యలో ముద్రించబడి ఉంటుంది. దీనిక్రింద "सत्यमेव जयते" (సత్యమేవ జయతే) అని వ్యాఖ్య చెక్కబడి ఉంటుంది. ఎడమ పరిధిలో "भारत" (భారత్) అన్న పదం దేవనాగరి లిపిలో మరియు కుడి పరిధిలో "INDIA" (ఇండియా) అన్న పదం ఇంగ్లీషులో, ముద్రించబడి ఉంటాయి. సింహ బురుజు (capitol) క్రింద రూపాయి చిహ్నం "₹" మరియు నాణెం విలువ (డినామినేషన్) "5" అంతర్జాతీయ సంఖ్యలలో కలిగి ఉంటుంది. | నాణెం ఈ వైపున మధ్యలో "పార్లమెంట్ భవనం" యొక్క చిత్రం ఉంటుంది. నాణెం పై పరిధి వైపున "भारत की संसद के 60 वर्ष" అని దేవనాగరి లిపిలో మరియు క్రింది పరిధి వైపున "60 years of the Parliament of India" అని ఇంగ్లీషులో ముద్రించబడి ఉంటుంది. సంవత్సరం "1952-2012" అని అంతర్జాతీయ సంఖ్యలలో, పార్లమెంట్ భవనం యొక్క చిత్రం పై వైపున అంతర్లిఖితంగ ఉంటుంది. |
| పది రూపాయల నాణెం | నాణెం ఈ వైపున అశోక స్తంభం లోని సింహ బురుజు (capitol) మధ్యలో ముద్రించబడి ఉంటుంది. దీనిక్రింద " सत्यमेव जयते" (సత్యమేవ జయతే) అని వ్యాఖ్య లిఖించబడి ఉంటుంది. ఎడమ పరిధిలో "भारत" | నాణెం ఈ వైపున మధ్యలో "పార్లమెంట్ భవనం" యొక్క చిత్రం ఉంటుంది. నాణెం పై పరిధి వైపున "भारत की संसद के 60 वर्ष" అని దేవనాగరి లిపిలో మరియు క్రింది పరిధి వైపున "60 years of |

| | | |
|---|---|---|
| | (భారత్) అన్న పదం దేవనాగరి లిపిలో, కుడి పరిధిలో "INDIA" (ఇండియా) అన్న పదం ఇంగ్లీషులో, ముద్రించబడి ఉంటాయి. సింహ బురుజు (capitol) క్రింద రూపాయి చిహ్నం " ₹ " మరియు నాణెం విలువ (డినామినేషన్) "10" అంతర్జాతీయ సంఖ్యలలో కలిగి ఉంటుంది. | the Parliament of India" అని ఇంగ్లీషులో ముద్రించబడి ఉంటుంది. సంవత్సరం "1952-2012" అని, పార్లమెంట్ భవనం యొక్క చిత్రం పై వైపున అంతర్లిఖితంగ ఉంటుంది. |

ఈ నాణెలు 'కాయినేజ్ యాక్ట్ 2011' (The Coinage Act 2011) ప్రకారం, చట్టబద్ధంగా చెలామణీ అవుతాయి. ఈ విలువ (డినామినేషన్) గల ఇప్పుడున్న నాణేలు కూడా చట్టబద్ధంగా చెలామణిలో కొనసాగుతాయి.

**ప్రెస్ రిలీజ్: 2011-2012/1993**

**అజిత్ ప్రసాద్**

**అసిస్టెంట్ జనరల్ మేనేజర్**